## బిఆర్ఎస్ పాలనలో గ్రామాలకు మహర్దశ

-కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్



సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కడ్తాల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

తెలంగాణ ఏర్పాటైన తర్వాత గ్రామాలన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని, తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ, మెరుగైన సూచనలు చేస్తూ గ్రామ పంచాయతీలను దేశంలోని మిగతా గ్రామ పంచాయతీలకు ఆదర్శంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నాయని, ప్రభుత్వ ప్రణాళికలను సర్పంచ్‌లు, పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో గ్రామాలను అభివృద్ధి చేయడంలో కీలకంగా పనిచేస్తూ అహర్నిశలు కష్టపడుతున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని గ్రామ పంచాయతీ నిధులు రూ. 10,00,000 లక్షల ద్వారా గాజుల యాదయ్య ఇంటి నుండి లక్ష్మణ్‌జీ ఇంటివరకు చేపట్టిన సిసి రోడ్డు పనులను బుధవారం స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, ఇతర నేతలతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, గూడూరు ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, రైతు సమన్వయ సమితి సభ్యులు మంగళపల్లి నరసింహ, వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, మల్లయ్య, బిక్షపతి, మహేష్, మాదారం గణేష్‌గౌడ్, క్యామ ఎట్టమ్మ, నాయకులు యాదగిరిరెడ్డి, అశోక్, రామచంద్రయ్య, రామచంద్రనాయక్, మంకి శ్రీను, కో ఆప్షన్ సభ్యులు వెంకటయ్యగౌడ్, రేపని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల బస్ స్టాండ్ కోసం భూములు తీసుకుని తమను మోసం చేశారని, నష్టపరిహారంను అందిస్తామని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తమకు న్యాయం చేయాలని, భూములు కోల్పోయిన రైతులకు ఇంటికో ఉద్యోగం, నష్టపరిహారం అందించాలని చేవెళ్ల మండల దామరగిద్ద గ్రామస్తులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేస్తున్న భూములు కోల్పోయిన రైతులు (చేవెళ్ల-ప్రభాతవార్త)



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త



చేవెళ్లలో ఈ నెల 26న కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ భారీ బహిరంగ సభ స్థలంను పరిశీలించి స్థానిక నాయకులతో మాట్లాడుతున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్‌లు, భారీ బహిరంగ సభ విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను చేవెళ్ల నియోజకవర్గ నాయకులు షాబాద్ దర్శన్, సున్నపు వసంతం, బీంభరత్, సత్యనారాయణరెడ్డి, దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, ఆగిరెడ్డి, దేశమోళ్ల ఆంజేనేయులు, మధుసూదన్‌రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు

## ఎన్నికల్లో వంద సీట్లు గెలవడం ఖాయం : మంత్రి మల్లారెడ్డి



గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టిన కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 23. ప్రభాతవార్త ః**

దివాళా తీసిన కాంగ్రెస్, మోసం చేసిన బీజేపీలపై ప్రజల్లో నమ్మకం పోయిందని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకునేందుకు జనాలంతా ఎదురు చూస్తున్నారని కార్మికశాఖ మంత్రి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని 1, 2,7, 8వ వార్డుల పరిధి సుతారిగూడ, అర్కల్‌గూడ, బాసురేగడి, జ్ఞానాపూర్ గ్రామాల్లో బుధవారం మంత్రి సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, వైకుంఠదామము, చెరువు చుట్టూ ఫెన్సింగ్, పాఠశాల అదనపు గదుల శంఖుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏండ్లకేండ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రస్తుతం దివాళ తీసిందని, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని బిజెపి దేశ ప్రజలను నాశనం చేసిందని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో చేపట్టిన అభివృద్దిని చూసి గ్రామాల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి హ్యాట్రిక్ సాదించబోతున్నామని, వందకు పైగా సీట్లలో గెలిపించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విదంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో అభివృద్ధి జరిగిందని, 15 వార్డులు ఉన్న మున్సిపాలిటిలో ఒక్కో వార్డులో రూ. 4.5 కోట్లతో అభివృద్ధి జరుగడం ఓ చరిత్ర అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రాములు, వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు రజిత వెంకటేష్, శ్రీలత శ్రీనివాస్‌రెడ్డి, అంథోనమ్మ పిలిప్స్, రాజకుమారి సుధాకర్, పెంటయ్య, హేమంత్‌రెడ్డి, బాల్‌రాజ్, జైపాల్‌రెడ్డి, వీణ సురేందర్‌గౌడ్, బిఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రసిడెంట్ నరేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రీవందర్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, జగన్‌రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



అర్కల్‌గూడలో డోలు వాయిస్తున్న మంత్రి మల్లారెడ్డి

## ఓటరు జాబితా రూపకల్పన పారదర్శకంగా చేపట్టాలి : అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

ఎన్నికలకు ఓటర్ జాబితా గుండెకాయ లాంటిదని ,ఓటరు జాబితా రూపకల్పన పారదర్శకంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో వికారాబాద్ నియోజకవర్గం ఏఈఆర్‌ఓలు ,బిఎల్‌ఓ సూపర్‌వైజర్లతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన అందరిని గుర్తించి ఫారం -6 ద్వారా ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఆగస్టు 26,27 సెప్టెంబర్ 2,3 తేదిలలో స్పెషల్ క్యాంపెయిన్ డేస్‌గా నిర్వహించడం జరుగుతున్నందున అందరూ బిఎల్‌ఓలు వారి పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్ర 5గంటల వరకు అందుబాటులో ఉండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి మార్పులు చేరుకులను చేపట్టి పారదర్శకంగా ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. బిఎల్‌ఓలను వివిధ శాఖలకు సర్దుబాటు చేయడం వల్ల ఇంకేమైనా ఖాళీలు ఉంటే వాటిని వెంటనే భర్తీ చేసి వారి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. ఓటర్ జాబితా నుండి చనిపోయిన వారిని తొలగించాలనుకుంటే కచ్చితంగా ఫామ్-7 ద్వారా ఫీర్యాదు పొందిన పిదపనే విచారణ జరిపి తొలగించాలన్నారు. ప్రతి బిఎల్‌ఓ తన పోలింగ్ స్టేషన్ పరిధిలో ఒక రిజిస్టర్‌ను నిర్వహించి అందులో ఎప్పటికప్పుడు ఫారం -6,7,8 ద్వారా వచ్చిన సవరణలను నమోదు చేయాలన్నారు కొతనత ఓటర్ నమోదుకు సెప్టెంబర్ 19 వరకు చివరి అవకాశం అని తెలిపారు. 80 సంవత్సరాలు దాటిన వయవృద్ధులు ,వికలాంగులు పోలింగ్ కేంద్రానికి వెళ్లకుండా తమ ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ సదుపాయం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశం కల్పించేందుకు వారి వివరాలను సేకరించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు జరగకుండా స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఏఈఆర్‌ఓలు, బిఎల్‌ఓలు, వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ ,తదితరులు పాల్గొన్నారు.



## వృధా అవుతున్న నీరు... పట్టించుకోని అధికారులు

- గంటల తరబడి ఇంటింటి నల్లాలు
- అవసరానికి మించిన నీరు.. అదమరిచిపోతున్న వాటర్‌మెన్‌లు
- ఒక్కో కాలనీకి సుమారు 4 గంటలు వదులుతున్న వైనం



వృధా అవుతున్న ఇంటింటి నల్లా నీరు

**షాద్‌నగర్, ఆగస్టు 23, (ప్రభాతవార్త) :**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చి ప్రతి ఇంటిలో నీటి తిప్పలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. అందులో భాగంగానే షాద్‌నగర్ మున్సిపల్‌లో సహితం మున్సిపల్ శాఖ వారు ప్రతి కాలనీలో ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చి నీరు అందిస్తున్నారు. కానీ అదమరిచిన వాటర్ మెన్‌లతో కాలనీల్లో గంటల తరబడి నీరు వదలడంతో పూర్తిగా వృదా అవుతూ రోడ్లపైకి వస్తున్నాయి. ఈ విషయమై పట్టించుకోవాల్సిన అధికారులు పట్టించుకోరు.. లైన్‌మెన్లు ఒక్కసారి నల్లా వదిలితే సుమారు 4, 5 గంటల పాటు అలాగే వదిలేస్తారు. దీంతో ఆయా కాలనీల్లో ప్రజలు అవసరం మేరకు పట్టుకున్న తరువాత మిగతా నీరు అంత వృధా అవుతుంది. కొందరు తమ తమ వాహనాలను, ఇంటి గోడలను వాకిళ్లను కడుగుతూ విచ్చల విడిగా రోడ్లపైకి వదిలేస్తున్నారు. వాటర్‌మేన్‌లకు ఒక సమయం సందర్భం అంటూ ఏం లేకపోవడంతో అసలు నల్లా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బంద్ అవుతుందో కూడా తెలియని అయోమయ పరిస్థితిలో ఆ నల్లా నీరు వృదా అవుతుంది. ఇలాంటి చిన్న చిన్న పొరాపాట్ల వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారడం తప్పదు. ఒక్కొక్క సారి సాయంత్రం 6 గంటలకు వదిలితే రాత్రి 10 గంటలైనా ఆ వాటర్ మెన్ వాల్ బంద్ చేయకపోవడం పట్ల పలువురు కాలనీ వాసులు విద్దురం వ్యక్తం చేస్తున్నారు. నీరును అదుపుగా వాడుకోని అవసరం ఉన్నావారికి అందిస్తే బాగుంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వాటర్ లైన్‌మెన్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి తగిన సమయానుకూలంగా నల్లాలను విడిచేవిధంగా సూచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా గంటల తరబడి నల్లాలు వదలకుండా తగిన సమయం కేటాయిస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు.

## బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ కోటిరెడ్డి తనిఖీ



పోలీస్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్‌పి ఎన్ కోటిరెడ్డి

**బొంరాస్‌పేట్, ఆగస్టు23, ప్రభాతవార్త ః**

వికారాబాద్ జిల్లా ఎస్‌పి ఎన్ కోటిరెడ్డి బుధవారం బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేరారు. పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఎస్‌పికి గౌరవవందనం చేసిన అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను, సిబ్బంది, టర్న్‌ఔట్, రికార్డు భద్రపరిచే గది, ఎస్‌ఎచ్‌ఓ గది, రిసెప్షన్ సెంటర్, బ్యారక్‌లు, లాకర్, పార్కింగ్ ప్రాంతాలను అయన పరిశీలించారు. రికార్డులను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న రికార్డుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు అధికారుల టర్న్‌ఔట్‌కు బాగుందని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని విభాగాలలో సిబ్బంది పనితీరు బాగుందన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, సైబర్‌నేరాలు వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులను గౌరవించి వారితో గౌరవం పొందాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకోసం వాహనాల వేగంను నియంత్రించేందుకు స్పీడ్‌గన్‌లను ఏర్పాటు చేసి వేగనియంత్రణ చేయాలని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతోపాటు వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా పచ్చదనంగా ఉంటే సిబ్బంది తమ విధులను ఉత్సహంగా ఒత్తిడి లేకుండా పనిచేయడాని ఉపయోగపడుతుందన్నారు. పోలీస్‌స్టేషన్ పరిశుభ్రంగా ఉండడంతోపాటు సిబ్బంది పనితీరు అన్ని విభాగాలలో బాగున్నందున ఎస్‌ఐశంకర్, సిబ్బందిని అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్‌పి కరుణసాగర్‌రెడ్డి, సిఐ రాములు, సిబ్బంది పాల్గోన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్‌ను వాడొద్దు

**మేడ్చల్, ఆగస్టు 23. ప్రభాతవార్త ః**

నిషేదించిన ప్లాస్టిక్ కవర్లు అమ్మినా, ఉపయోగించిన చట్టపరమైన చర్యలతో పాటు జరిమానా విధిస్తామని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని రెస్టారెంట్లు, హోటళ్లు, ఇతర వ్యాపార సముదాయాల్లో బుధవారం మున్సిపల్ కమిషనర్, సిబ్బంది ప్లాస్టిక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 75 మైక్రాన్‌ల కన్న తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లపై నిషేదం ఉందని, చట్టపరమైన నిబందనలు ఉల్లంగించిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ వస్తువులు, కవర్ల వాడకాన్ని మానుకోవాలని సూచించాడు. దుఖానాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఇంచార్జ ఆర్‌ఓ రాంచందర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




మేడ్చల్‌లోని హోటళ్లను తనిఖీ నిర్వయిస్తున్న మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్

## తెలంగాణలో కుటుంబపాలనకు చరమగీతం పలకాలి

-బీఆర్ఎస్ అభ్యర్థులలో బీసీలకు అన్యాయం -కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలి

**ఘట్‌కేసర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని రాజ్యసభసభ్యులు-ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కోవ లక్ష్మణ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బైపాస్‌రహదారి చౌరస్తాలో బుధవారం ఆయన బీజేపీ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఘట్‌కేసర్ ఎంపిపి-బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఘట్‌కేసర్ మండల కార్యాలయాన్ని ఎంపీ లక్ష్మణ్ రిబ్బన్ కత్తిరించి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రైతులకు పీఎం సమ్మాన్‌నిధి, ఆయూష్మాన్‌భారత్, వీధివ్యాపారులకు ఉపాధి తదితర పథకాలను అమలు చేస్తుందని వాటిని ప్రజలలోకి తీసుకువెళ్లాలని సూచించారు. డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులకు కేటాయించకుండా మోసం చేస్తుందన్నారు. ఎంపీ విశ్వకర్మ పేరుతో వెనుకబడిన వర్గాలకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను సీఎం ప్రకటించారని బీసీలకు అన్యాయం చేశారని, అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యేలు కోట్లాది రుపాయలు దోచుకోగా తిరిగి టికెట్లు ఇచ్చారని లక్ష్మణ్ ఆరోపించారు. బీఆర్ఎస్ రాచరిక, నియంత పాలనకు చరమగీతం పలకాలని, కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి, గిరిజనమోర్చ జాతీయకార్యవర్గసభ్యులు నానావత్ బిక్కునాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, ప్రధానకార్యదర్శి విజయ్, జిల్లా ఇంచార్జ్ నరేందర్, రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు-కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్, పవన్‌రెడ్డి, ఘట్‌కేసర్ మండల శాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేంధర్‌రెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేశ్, మాజీ వైఎస్ ఎంపిపి అచ్చిని నర్సింహ్మా, జిల్లా కార్యవర్గసభ్యులు వై.శ్రీనివాస్‌రెడ్డి, రవిశంకర్, మండల ప్రధానకార్యదర్శులు కొటగిరి ప్రభంజన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, ఉపసర్పంచ్ మాయ నరేశ్, నాయకులు కెఎల్‌జీ ప్రసాద్, అనిల్‌రెడ్డి, మధుసూధన్‌గౌడ్, రాజారమేశ్, శ్రీరాములు, బసవరాజుగౌడ్, జీవన్‌రెడ్డి, పిట్టల రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న విలేకరులతో మాట్లాడుతున్న రాజ్యసభసభ్యులు లక్ష్మణ్, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## ప్రజలకు సౌకర్యాల కల్పనకు కృషి

**ఘట్‌కేసర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నానమి మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 16వ వార్డు బాలాజీనగర్‌లో బుధవారం ఆమె తన సొంత నిధులు రూ.3.50 లక్షలతో 105 మీటర్ల సిమెంట్‌రోడ్డు నిర్మాణం చేయించారు. ఎస్‌డిసీ నిధులతో 105 మీటర్లు సీసీ రోడ్డు వేయగా మిగితా పనిని ఆమె తన సొంత నిధులతో వేయించారు. ప్రజలకు రోడ్డు సౌకర్యం మెరుగు పరిచేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. రోడ్డుపై గతంలో గుంతలు పడి ప్రజలు ఇబ్బందులు పడగా సీసీ రోడ్డు నిర్మాణం చేస్తునా న్నమని తెలిపారు. నాయకులు జహంగీర్, అస్లాం, ఫయిమ్ తదితరులు ఉన్నారు.



బాలాజీనగర్‌లో సీసీ రోడ్డు వేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని

## శాస్త్రవేత్తల కృషి దేశానికి గర్వకారణం

-చంద్రయాన్ సెక్సెస్ ప్రతి భారతీయుడిని గౌరవంగా తలెత్తుకునేలా చేసింది : బండి సంజయ్



**శంషాబాద్ ఆగస్టు23, ప్రభాతవార్త :**

చంద్రయాన్ సెక్సెస్ ప్రతి భారతీయుని తలెత్తుకునేలా చేసిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన చంద్రయాన్ విజయోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ప్రపంచంలో భారత్ పేరు మారుమోగుతున్నదని భారత్ విశ్వ గురువుగా మారబోతున్నదని ఆయన పేర్కొన్నారు. భారత ప్రదాని నరేంద్ర మోడీ నాయకత్వంలో త్వరలో భారత్ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానానికి చేరుకోబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రేమ్ రాజ్ ,మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు వై.శ్రీధర్, నందకిశోర్, పాశం శ్రీధర్, కొమురయ్య, బుక్క ప్రవీణ్ కుమార్, సునిగంటి సిద్దులు ,మండే కుమార్ యాదవ్, కనకమామిడి కృష్ణ, అశోక్ రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, జోగు రవి, తదితరులు పాల్గొని భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు.

## పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలి

-ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**కొత్తూరు ఆగస్టు23, ప్రభాతవార్త :**

పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బిసి బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై కొత్తూరు మున్సిపాలిటీ చెందిన 16 మంది కులవృత్తులకు మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తికోసం కన్నతండ్రినే కడతేర్చిన కొడుకు

-ఆకలవుతుంది అన్నం పెట్టమని అడిగిన పాపానికి

-బక్కెట్ మూతతో బాది చంపిన తనయుడు

- వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో ఘటన

**పూడూరు. ఆగస్టు 23, ప్రభాతవార్త :**

ఆస్తికోసం కన్నతండ్రినే కడతేర్చిన ఓ కసాయి కొడుకు ఉదంతమిది. ఆకలవుతుంది అన్నం పెట్టమని అడిగిన పాపానికి తండ్రికి అన్నం పెట్టకపోగా, కోపోద్రిక్తుడైన కొడుకు నీవు చస్తే నీ పేరున ఉన్న ఆస్తి నాకు వస్తుందని దుర్భాషలాడుతూ బక్కెట్‌మూతతో దారుణంగా కొట్టిచంపిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. చెన్‌గోముల్ ఎస్‌ఐ గిరి కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన గౌతపురం చెంద్రయ్య (70) అనే వృద్ధుడు మంగళవారం రాత్రి 7గంటల ప్రాంతంలో ఆకలి అవుతుంది అన్నం పెట్టమని ఇంట్లో అడగ్గా, అక్కడే ఉన్న అతని కొడుకు నర్సింలు నీకు అన్నం పెడితే మాకు ఏమిలాభం, నీవుచావురా...అని గొడవకు దిగి నీవుచస్తే నీ పేరున ఉన్న పొలం నాకు వస్తుందని బక్కెట్ మూతతో తీవ్రంగా కొడుతుండగా, కోడలు జంగమ్మ, ఆమె పిల్లలు మధ్యలోకి వచ్చి విడిపించారు. దీంతో తండ్రి చెంద్రయ్య, కొడుకు నర్సింలులు చెరోఇంటిలోకి వెళ్లిపోయారు. అదేరోజు రాత్రి 9గంటలకు, బుధవారం ఉదయం సుమారు 3.30గంటల ప్రాంతంలో అన్నం తీసుకుని నర్సింలు తన తండ్రి పడుకున్న ఇంట్లోకి వెళ్లి చూడగా చెంద్రయ్య (70) విగతజీవిగా ఉన్నాడు. ఈ విషయాన్ని మండలం పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న తన సోదరి జిల్లేల్ల సుజాతకు వివరించగా, ఆమె పూడూరుకు చేరుకొని తన తండ్రి చెంద్రయ్యను వచ్చి చూసేసరికి మృతిచెంది ఉన్నాడు. మృతుడి మెడపై కమిలిన గాయాలు ఉండడం తో అనుమానించిన సుజాత తన సోదరుడు నర్సింలును నిలదీయగా ఏమీ చెప్ప కుండా అక్కడినుండి పారిపోయాడు. దీంతో ఆస్తికోసమే తన తండ్రి చెంద్రయ్యను తన తమ్ముడు నర్సింలు హత్య చేశాడని అనుమానించిన మృతుడి కూతురు సుజాత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గిరి తెలిపారు.

## మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కలిసిన జడ్పీటిసి,ఎంపిపి



**తలకొండపల్లి ఆగస్టు23,ప్రభాతవార్త :**
కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం బుధవారం మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను జడ్పీటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్‌లు కలిసి పుష్పగుచ్ఛ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కృషి చేయాలని మంత్రి కోరినట్లు తెలిపారు.అదే విధంగా నిరుపేదలైన పేద ప్రజలకు గృహలక్ష్మి కింద ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కెటిఆర్ నాయకత్వంలో కల్వకుర్తి అభివృద్ధి మరింత ముందుకు సాగాలని వారు మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు.సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న బిఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో హైట్రిక్ విజయం సాధించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జడ్పీటిసి ఉప్పల వెంకటేష్,రాష్ట్ర అవోపా అధ్యక్షుడు మలిపెద్ది శంకర్,ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,నాయకులు బుచ్చిబాబు,గౌడ సంఘం నియోజకవర్గ కన్వీనర్ అశోక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

**-ఎమ్మార్పిఎస్ నియోజకవర్గం ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్**



నర్సప్పగూడలో ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్న దృశ్యం

**నందిగామ ఆగస్టు23,ప్రభాతవార్త :**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ,వచ్చే నెలలో చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్,ఎంఎస్పీ విశ్వరూప మహాసభ నియోజకవర్గం ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్ మాదిగ పిలుపునిచ్చారు.నందిగామ మండలం నర్సప్పగూడలో సోమవారం రాత్రి నందిగామ మండల ఇంచార్జీ కొంగర లక్ష్మయ్య ఆధ్వర్యంలో నర్సప్పగూడలో ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రాజును ఎన్నుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ....రాజకీయ పార్టీలన్ని ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఉపయోగించుకొని మాదిగల ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయే తప్పా పార్లమెంట్‌లో బిల్లు పెట్టి సమస్య పరిష్కారం చేయడం లేదన్నారు. అధికారంలోకి వచ్చేంత వరకు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడి తీరా అధికారంలోకి రాగానే వర్గీకరణను విస్మరిస్తున్నారని ఆరోపించారు.ఇక కపట రాజకీయాలు మాదిగల ముందు చెల్లవు అని అన్నారు.ఎస్సీ వర్గీకరణ మాదిగలకు న్యాయం చేయలేక పోయిందని విచారం వెలుబుచ్చారు.ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో లక్షలాది మందితో హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని ఈ సభకు జిల్లా నలుమూలల నుండి మాదిగలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## పడకల్ ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక




**తలకొండపల్లి ఆగస్టు23,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం గ్రామ కార్యవర్గాన్ని మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బోల్ల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తుమ్మల రామస్వామి ,గౌరవ అధ్యక్షుడిగా రాజమోని జంగయ్య,ఉపాధ్యక్షులుగా రఘు, స్వామి,పద్మ ,రామస్వామి,రాములు, యాదయ్య,జంగయ్య,ప్రధాన కార్యదర్శిగా మద్దూరి మహేష్,కోశాధికారిగా ఆర్.నరసింహ ,సలహాదారులుగా ఆంజనేయులు,కార్యదర్శులుగా మల్లేష్ ,మహేష్,శ్రీశైలంతో పాటు పలువురిని కార్యకర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ..ముదిరాజులు ఐక్యంగా ఉండి ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సొసైటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ముదిరాజ్ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయానికి లక్ష విరాళం

**- ఆలయ కమిటీకి చెక్కును అందజేసిన వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, ఆగస్టు 23, (ప్రభాతవార్త) :**
ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేలయానికి తన వంతు సహాయం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ బుధవారం రూ. 1లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... దేవాలయాల నిర్మాణంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన అలవాడుతుందని, ప్రతి ఒక్కరికి ఆద్యాత్మిక చింతన ఎంతో అవసరమని తద్వార మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. మొగిలిగిద్ద గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పున:నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించడం ఆనందంగా ఉందని అన్నారు. ఆ భగవంతున్ని ఆశీర్వాదాలు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, పర్వతాపూర్ ఎంపీటీసీ మల్లేష్, ఆలయ కమిటీ సభ్యులు అంబటి రాజు, వెంకటేష్‌గుప్త, గుట్ట రాజు, లతీఫ్, మాలిక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న వీర్లపల్లి శంకర్

## కులవృత్తులను ప్రోత్సహించడమే కెసిఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**- 294 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ**
**- నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన అభిమానులు కార్యకర్తలు**

**షాద్‌నగర్, ఆగస్టు 23, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు, అన్ని మతాలకు సరియైన న్యాయం చేస్తున్నారని, సబండవర్గాల అభివృద్ధితోనే దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుందని, అందుకు మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 294 మంది లబ్ధిదారులకు విడుదలైన బీసీ బంధు చెక్కులను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుల వృత్తులను కాపాడి వారికి ఆర్థికంగా చేయూత అందించేందుకే ఈ బీసీకుల వృత్తిదారులకు 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. బ్యాంకుల ద్వారా షూరిటీ, గ్యారెంటీగా ఏమీ లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో నేరుగా లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే నాయి బ్రహ్మణులకు, రజకులకు ఉచిత కరెంటు, గొల్ల కురుమలకు గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ రాజావరప్రసాద్, జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీపీ ఖాజాఇద్రీస్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నటరాజన్, వివిధ మండలాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు.

## కాంగ్రెస్‌లో చేరిన మహిళలు

**-వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని పిలుపు**

**మొయినాబాద్, అగస్టు 23, ప్రభాతవార్త :**
టీపిసిసి రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్ ఆధ్వర్యంలో భారిగా మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, బుదవారం మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలలో సమావేశం నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య నాయకులు టిపిసిసి రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్ హజరయ్యారు, ఈ సందర్భంగా మొయినాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకురాలు బి. అరుణ మరియు వారితో పాటు పెద్ద ఎత్తున వంద మంది మహిళలు శాబాద్ దర్శన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరుతు బీఆర్ఎస్ పార్టీలో మహిళలకు ప్రాతీనిద్యానికి ఏమాత్రం చోటులేదని, ముఖ్యమంత్రి కూతురు కవిత కు తప్పా మరే మహిళలకు సరైన గౌరవం లేదన్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరిన మహిళలను ఉద్దేశించి శాబాద్ దర్శన్ మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకంగా గుర్తింపు ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు, బిఆర్ఎస్ పార్టీ యొక్క ఎమ్మెల్యేల జాబితాలో ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళలను అవమానపరిచారని, అసలు బీఆర్ఎస్ పార్టీలకు మహిళలకు చోటేలేకుండా ఉందన్నారు, మహిళలలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ, ప్రత్యేకంగా పార్టీలో మహిళలకు స్ధానం కల్పింస్తుందన్నారు, ముఖ్యమంత్రి కూతురుకు సకల సౌకర్యాలు కల్పించినంత మాత్రన రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళకు న్యాయం జరిగినట్లు కాదని కేసిఆర్ తెలుసుకోవాలన్నారు, వచ్చే ఎన్నికల్లో చేవేళ్ల అసెంబ్లి ఎన్నికల్లో గెలుపు దిశగా మహిళలు పనిచేయాలని అన్నారు, మహాళలు అనుకుంటే రాజ్యాలే కులిపోయాయని, తెలంగాణ రాష్ట్రంలో మధ్యం ఏరులైపారుతుందని, మద్యంతో తెలంగాణలో లక్షల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు, వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి మహిళలే తగిన బుద్ధిచెప్తారన్నారు, మహిళలే కేసిఆర్‌ను ఓడిస్తారన్నారు, ఈ కార్యాక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ చంద్రారెడ్డి, ఎంపిటీసీల ఫోరమ్ ఉపాధ్యక్షులు పట్నం రాంరెడ్డి, టిపిసిసి ఫిషర్మెన్ జిల్లా అధ్యక్షులు నారయణపురం మహేందర్ ముదిరాజ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొక్క వెంకట్ రెడ్డి, మండల నాయకులు మర్రి రవిందర్ రెడ్డి, మాజి ఉప సర్పంచ్ కావలి రమేష్, నాయకులు అన్నంత రెడ్డి, బిక్షపతి ముదిరాజ్, శ్రీశైలం, మల్లేష్ తధితరులు పాల్గోన్నారు.



బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలతో మాట్లాడుతున్న టిపిసిసి నాయకులు శాబాద్ దర్శన్

## వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన అవసరం

**-జిల్లా లీగల్ సర్వీసేస్ అధికారి,సీనియర్ సివిల్ జడ్జీ ఇందిరా**



అలూరులో నిర్వహించిన వ్యవసాయ చట్టాల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసేస్ అధికారి,సీనియర్ సివిల్ జడ్జీ ఇందిరా

**చేవెళ్ల ఆగస్టు 23, ప్రభాతవార్త**
వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన అవసమని, చట్టాలపై రైతులకు పూర్తిగా అవగాహన కల్గినప్పుడే న్యాయం చేకురుతుందని, రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసేస్ అధికారి,సీనియర్ సివిల్ జడ్జీ ఇందిరా అన్నారు. బుధవారం చేవెళ్ల మండలం అలూర్ గ్రామంలో వ్యవసాయ చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసేస్ అధికారి,సీనియర్ సివిల్ జడ్జీ ఇందిరా మాట్లాడుతూ రైతులు మోసంకు గురికాకుండా ఉండాలంటే చట్టాలను తెలుసుకోవాలన్నారు. రైతులకు పంటలు పండించడంతో పాటు తమ పంటను కాపాడుకునే హక్కు కూడా ఉంటుందన్నారు. రైతులకు మోలు చేసే అనేక చట్టాలున్నాయని, రైతులు అన్యాయంకు గురైనప్పుడు తమకు గల హక్కులతో పోరాటం చేస్తే న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రైతులకు నకిలి విత్తనాలు అందించిన వారిపై క్రిమినల్ కెసులను నమోదు చేయడంతో పాటు నష్టపరిహారంను కూడ అందించేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియోషన్ అద్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి, చేవెళ్ల ఎడిఓ రామాదేవి, చేవెళ్ల ఎఓ తులసీ, ఎఇఓ రాజేశ్వర్‌రెడ్డి, అలూరు సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు, ఎంపిటిసి నరేందర్ తదితరులు పాల్గోన్నారు.


## లబ్ధిదారులకు బిసి బంధు చెక్కులు అందజేత



లబ్దిదారులకు బిసి బంధు పథక చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, ఆగస్టు 23 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన కొండాపురం శంకరమ్మ, అండెకర్ బన్సీలాల్, జపాలా నర్సింహ, పోలోజు రాఘవేందర్‌లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బిసి బంధు పథక చెక్కులను బుధవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అందజేశారు. గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఒరుగంటి రాధిక శేఖర్, బండి ఉమారాణి అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు చేపట్టాలి: టిఎస్ యుటిఎఫ్



టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమ దృశ్యం

**యాచారం, ఆగస్టు 23 ప్రభాతవార్త**
టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని గునగల్ మోడల్ స్కూల్, బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాల, మాల్, యాచారం, నల్లవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని అదే విధంగా పెండింగ్‌లో ఉన్న డిఎ, హెల్త్ ప్రాబ్లమ్‌తో బిల్స్ పెట్టుకున్న ఉపాధ్యాయుల బిల్స్, అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను డిఎస్సీ ద్వారా నింపాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జగన్నాథం, మండల అధ్యక్ష, కార్యదర్శులు సాలు వాల నర్సింహ, పి. అంజయ్య, మల్లేష్, మోతీలాల్, వెంకటేష్, రమేష్, మహేష్, జగదీష్, సీనియర్ ఉపాధ్యాయులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


## తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలకు సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

**కొడంగల్,అగష్టు 23ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో తహశీల్దార్ విజయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు.త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం బూత్‌లేవల్ అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రక్రియలో నిర్వర్తించాల్సిన విధులకు సంబందించి పలు సూచనలు,సలహాలు చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌కుమార్,ఎన్నికల డీటీ శివకుమార్‌లతో పాటు బీఎల్ఓలు పాల్గొన్నారు.

## వికలాంగులకు దేవుడు సిఎం కెసిఆర్ :ఎమ్మెల్యే



చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో పించన్‌లను అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల ఆగస్టు 23, ప్రభాతవార్త :** వికలాంగులకు పించన్‌లను పెంచి సిఎం కెసిఆర్ దేవుడుగా మారడని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుదవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో అసరా పించన్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ గతంలో వందలల్లో ఉన్న పించన్‌లను వెయిలల్లో పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కిందన్నారు. వృద్దులకు ప్రతి నెల క్రమం తప్పకుండా పించన్‌లను అందజేస్తున్నది కేవలం తెలంగాణ ప్రభుత్వమే మాత్రమేనన్నారు. పించన్‌లను అందనంగా వెయ్యి రూపాయలను పెంచామన్నారు. ప్రభుత్వం వికలాంగులను, వృద్దులను అదుకునేందుకు పించన్‌లను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, వైస్ ఎంపిపి శివప్రసాద్, సర్పంచ్ మాణిక్యరెడ్డి, అలూరు ఎంపిటిసి నరేందర్, మండల పార్టీ అద్యక్షుడు ప్రభాకర్, సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఎన్ను జంగారెడ్డి, కవ్వగూడేం నర్సింలు, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ నర్సింలు తదితరులు పాల్గోన్నారు.

## సింగరేణి రిటైర్డు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. కొర్రెముల పంచాయతీ పరిధిలోని సుప్రభాత్ టౌన్‌షిప్‌లో బుధవారం అసోసియేషన్ కార్యవర్గ సమావేశం టి. ఉమాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆళవందార్ వేణుమాధవ్ మాట్లాడుతూ సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. రిటైర్డు ఉద్యోగులకు కనీస పెన్షన్ 15 వేల రూపాయలు ఇవ్వాలని, తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని, నగరంలో వసతి గృహం ఏర్పాటు చేయాలని, బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో కార్మికుల మెడికల్ కార్డు చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బానయ్య, కోశాధికారి విజయబాబు, బి. బీరయ్య, బి. రామచంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ, రాజిరెడ్డి, పార్థసారథి పాల్గొన్నారు.



కొర్రెముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో జరిగిన సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న అధ్యక్షుడు టి. ఉమాకర్.

## నేడు, రేపు గురుకుల మహిళ డిగ్రీ కళశాలలో స్పాట్ అడ్మిషన్‌లకు దరఖాస్తు

**-కళశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ శర్మ**

**మొయినాబాద్ అగస్టు 23, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రి కళశాలలో డిగ్రి కోర్సుల్లో మిగిలిన సీట్లను భర్తి చేయడానికి స్పాట్ అడ్మిషన్‌లకు ధరఖాస్తు కోరుతున్నారు, బుదవారం మొయినాబాద్ మండల పరిధిలోని ఎత్బార్‌పల్లి గ్రామ రెవెన్యూలోగల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రి కళశాలలో మిగిలిన కోర్సులు బి.ఎసీ, ఎంపీఎసీ,ఎం.ఎస్.సి.ఎస్, గ్రూప్‌లు, బీ.కాం, బి.ఎ, ఎచ్ఈపి, తధితర గ్రూపుల్లో సీట్లను భర్తి చేయడానికి గురువారం మరియు శుక్రవారం ఉదయం 9:30 నిమిషాలకు అసక్తి కలిగిన విద్యార్దులు తల్కొట్ట రెవెన్యూలో గల ఎస్.వి ఇంజనీరింగ్ కళశాలలో స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ మహిళ డిగ్రి కళశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు, కాగ ఆసక్తి కలిగిన విద్యార్దులు, వారియొక్క సర్టీఫికెట్‌లు ఎస్.ఎస్.సీ, ఇంటర్, మెమోలు, కుల ధ్రువీకరణ పత్రాలు, 10వ తరగతి బోనాఫైడ్, టీసి, ఆధార్ కార్డు, 5 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరయిన వారికి స్పాట్ అడ్మీషన్‌లు పోందుతారని తెలిపారు, ఈ సందర్భంగా ప్రన్సిపాల్ మాట్లాడుతూ ఆయా కులాల కెటగిరిలో ఖాలీగా ఉన్న సీట్లను భర్తి చేస్తున్నట్లు తెలిపారు, అడ్మీషన్ పోందిన వారికి ఉచ్చితంగా పోషికాహారం, వసతి, పుస్తకాలు, స్టేషనరి, దుస్తులు, గురుకుల సోసైటి సమకురుస్తుందన్నారు, డీగ్రి పూర్తి అయిన అనంతరం ప్లేస్‌మెంట్ అవకాశాలు కూడ కల్పిస్తున్నట్లు తెలిపారు, ప్రతి పేద విద్యార్దికి ఇదోక చక్కటి అవకావంగా తీసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు,

### విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి



విద్యార్థులకు నగదును అందజేస్తున్న బయోస్టేడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్

**షాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :**
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని బయోస్టేడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ గోకుల్ దాస్‌లే తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 10మంది విద్యార్థులకు బయోస్టేడ్ కంపెనీ వారు ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున నగదును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులైన వారికి ప్రోత్సహించడం సంతోషంగా ఉందని, విద్యార్థులు 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదవాలన్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో దేశవ్యాప్తంగా 4వేల మంది విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్ నవీన్ ముద్ర, రీజినల్ మేనేజర్ ర ఒజిత్‌కుమార్, టీఎం విజయ్‌కుమార్, సర్పంచ్ పెంటయ్య, ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

**షాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పెదవేడు సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పెద్దవేడు సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.... పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కార్పోరేట్ ఆసుపత్రులు పేద ప్రజలకు మెరుగైన వైద్య అందించేందుకు ముందుకు రావాలన్నారు.దాతలు ముందుకు వచ్చి వైద్య సేవలు చేయాలన్నారు.ఇలాంటి అవకాశాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య




అంత్యక్రియల్లో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**శంకర్‌పల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నయిం తండ్రి మహమద్ హుస్సేన్ అకాల మృతి చెందడంతో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వారి కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు.తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫరీద్, నాయకులు గోపాల్‌రెడ్డి, మన్నె లింగం తదితరులు పాల్గొన్నారు.

## బిసిలపై సిఎం కెసిఆర్‌కు వివక్ష

**శంకర్‌పల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి కెసిఆర్ బిసి కులాలపై వివక్షత చూపుతున్నారని శంకర్‌పల్లి మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల మంది ముదిరాజ్‌లు, గంగపుత్రులు ఉన్నారని, తమ సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిరాజ్‌లను రాజకీయంగా ఎదగకుండా అణచివేస్తున్నారని ఆరోపించారు. తమ సామాజిక వర్గం నుంచి పటాన్ నియోజకవర్గంలో నీలం ముదిరాజ్‌కు, సంగారెడ్డిలో పులిమామిడి రాజు ముదిరాజ్‌కు ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని అన్నారు. భవిష్యత్తులో ముదిరాజ్‌లు ఉద్యమించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీనివాస్, మన్నె వెంకటేశం, మైసయ్య, శ్రీనివాస్, హరీష్, రాఘవేందర్, మహేష్, పాండు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

## కలెక్టర్ చెంతకు ట్రస్ట్ భూమి కుంభకోణం

-జిల్లా కలెక్టర్ హరీష్ కుమార్‌ను కలిసిన అఖిల పక్ష నేతలు



నందిగామ వెంకట్రావ్ ట్రస్ట్ భూమిలో జరిగిన అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అఖిల పక్ష నేతలు

**నందిగామ ఆగస్టు23,ప్రభాతవార్త :** నిరుపేద పిల్లల చదువుల కోసం-బైలాస్ ప్రకారం కేటాయించిన 102 ఎకరాల వెంకట్ రావు ట్రస్ట్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ల కుంభకోణం విషయమై మంగళవారం కాంగ్రెస్,సిపిఎం ,సిపిఐ అఖిల పక్షం నేతలు జిల్లా కలెక్టర్ హరీష్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.పిల్లల చదువులకోసం -రైతుల కోసం న్యాయం అందించే దిశగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.రాజు,నందిగామ, కొత్తూరు ఉమ్మడి మండలాల సిపిఎం కమిటీ సభ్యులు బీస సాయిబాబు,నందిగామ కాంగ్రెస్ ఎంపిటిసిలు చంద్రాపాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, కాంగ్రెస్ సీనియర్ నేతలు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి జరిగిన అక్రమాలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ట్రస్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను విన్న కలెక్టర్ తీవ్రంగా స్పందించినట్లు పేర్కొన్నారు.ట్రస్ట్ భూమిలో జరిగిన అక్రమాలపై పూర్తి సమాచారాన్ని సేకరించి సత్వరమే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బరోసా ఇచ్చినట్లు అఖిల పక్ష నేతలు తెలిపారు.

## నేడు కరీంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్

**కోట్‌పల్లి, ఆగస్టు 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలో గురువారం నాడు ఉదయం ఎనిమిది గంటలకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, తెలిపారు, ఈకార్యక్రమానికి మండల పార్టీ నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్



పోచారం మున్సిపల్ నారాపల్లిలోని మసీదును సందర్శించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ నారపల్లిలో మంత్రి మల్లారెడ్డి తన స్వంత నిధులు 12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు భద్రారెడ్డి పరిశీలించారు. సీసీ రోడ్లు, ఈద్గా వద్ద సీసీ రోడ్డు, ఫ్లోరింగ్ తదితర పనులను పరిశీలించారు. మేడ్చల్ నియోజకవర్గంలో మున్సిపాల్టీలు, మండలాల్లోని ఆయా గ్రామాల్లో కోట్లాదీ రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇంకేమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని బీఆర్ఎస్ నాయకులు భద్రారెడ్డి అన్నారు. చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు మోటుపల్లి పోచమ్మ, ఎస్. రవీందర్, సుధాలక్ష్మి, ఎస్. సాయిరెడ్డి, బి. వెంకటేశ్ గౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, నాయకులు ఎ. నర్సింహ, బి. రాజేశ్వర్ రెడ్డి, జితేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా వెంకటేశ్

-ప్రధానకార్యదర్శిగా లింగస్వామి నియామకం



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంటున్న వెంకటేశ్

**ఘట్‌కేసర్, ఆగష్టు 23, ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ సంఘం ఘట్‌కేసర్ మండల అధ్యక్షులుగా మెడబోయిన వెంకటేశ్, ప్రధానకార్యదర్శిగా వరికుప్పల లింగస్వామిలు నియమితులయ్యారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈసందర్భంగా జాతీయ అధ్యక్షులు-రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా వారు నియమాకపు పత్రాలను అందుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, నాయకులు వరికుప్పల లింగస్వామిలు బీసీ సమస్యలపై చురుకుగా పనిచేస్తుండటంతో వారికి ఘట్‌కేసర్ మండల సంఘం బాధ్యతలు అప్పగించారు. బీసీ రాజ్యాధికారం దిశగా ఐక్యతతో ముందుకు సాగాలని ఆర్. కృష్ణయ్య సూచించినట్లు వారు తెలిపారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలను రాజకీయపార్టీలు విస్మరిస్తున్నాయని వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరముందన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ గుజ్జ రమేశ్, మాజీ ఎంపిటీసీ జంపాల రమేశ్, నాయకులు కంది సత్యనారాయణ, మెడబోయిన నరేశ్, బంగారు బాబు, శేఖర్, రమేశ్, మితేష్, మనోహార్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ సన్నాహక సమావేశం

**తాండూరు టౌన్ ఆగస్టు23,ప్రభాతవార్త :** ఈనెల 26వ తేదిన చేవెళ్లలో జరిగే ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ భారీ బహిరంగ సభకి ముఖ్యఅతిథిగా ఎఐసిసి అధ్యక్షుడు మల్లీకార్జున ఖర్గే హాజరవుతున్న సందర్భంగా గురువారం ఉదయం 11గలకు తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పెద్దేముల్ జడ్పిటిసి ధారసింగ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యనాయకుల సన్నాక సమావేశానికి ముఖ్య అథితిగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు ఎం.రమేష్ మహారాజు పాల్గొంటారని ఈ కార్యక్రమంలో బహిరంగ సభను ఉద్దేశించి భారీ జన సమీకరణ కోసం పిసిసి అధ్యక్షుడు ,టిపిసిసి ఉపాధ్యక్షుడు దిశానిర్ధేశం చేస్తారని వెల్లడించారు.కావున తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,బిసి,ఎస్సీ,ఎస్టీ కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు విద్యార్థి విభాగం నాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు, కార్యకర్తలు ,ఎంపిటిసి,సర్పంచ్‌లు,మాజీ జడ్పిటిసి,మాజీ ఎంపిపిలు, మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్‌లు,మాజీ చైర్మన్లు ,మున్సిపల్ కౌన్సిలర్లు,పెద్దఎత్తున్న హాజరుకావాలని కోరారు.

# ఎన్నికల సమయంలో వచ్చే నాయకులను నమ్మవద్దు

-వికలాంగుల పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



వికలాంగులకు పెన్షన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ ఆగస్టు23,ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో చుట్టపు చూపుగా వచ్చిపోయే నాయకులను నమ్మి ఓట్లు వేయవద్దని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.వైఎస్ఆర్ గార్డెన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వికలాంగులకు 416 రూపాయల పెన్షన్లను ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.ప్రతి నెల కోటి 60 లక్షల రూపాయల పెన్షన్ల వికలాంగులకు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగుల పై ప్రత్యేక శ్రద్ధతో వారి పెన్షన్లను రోజురోజుకు పెంచుతూ పోతున్నారని ప్రకాష్ గౌడ్ అన్నారు.ప్రతి నెల 416 రూపాయల చొప్పున అందజేయడం వల్ల వికలాంగుల జీవితాల్లో సంతోషం కనిపిస్తుందని అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం కెసిఆర్ మాత్రమే ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని ఏ ఎన్నికలు వచ్చినా కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రకాష్ గౌడ్ సూచించారు.ఎన్నికల సీజన్ వచ్చినందున కొత్త కొత్త కార్లు వేసుకొని రంగురంగుల జెండాలు పట్టుకొని వచ్చే నాయకులను నమ్మి మోసపోవద్దని సూచించారు.మాయ మాటలు చెప్పడానికి గ్రామాలకు వచ్చే వారిని నమ్మి ఓట్లు వేసేనత మళ్లీ ఐదేళ్ల వరకు కనిపించారని ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,శంషాబాద్ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి,మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు ,ఎంపిడివో వసంత లక్ష్మి,మేకల వెంకటేష్ ముదిరాజ్,బద్రు నాయక్,అజయ్,సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి దేవరకొండ రమేష్ యాదవ్,వట్టేల సతీష్ యాదవ్,సునిగంటి సిద్దులు,పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,కోనమోల శ్రీనివాస్,దీపా మల్లేష్,మోహన్ రావు,సత్యానందం ,అనగోనే శ్రీకాంత్ గౌడ్,హీరే కార్ శివాజీ,వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తాం

-ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్



యంనంపేట్‌లోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల గేటు వద్ద సిబ్బందితో మాట్లాడుతున్న ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** శ్రీనిధి కళాశాల విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట్ శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం నకిలీ యూనివర్శిటీ పేరుతో దాదాపు 290 మందికిపై గా విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చి మోసం చేసిన విషయమై కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నించిందుకు విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులతో కలిసి కళాశాల వద్దకు వెళ్లగా ఎన్ఎస్‌యుఐ నాయకులను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ మాట్లాడుతూ యూనివర్శిటీ పేరుతో విద్యార్థులను మోసగించిన శ్రీనిధి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్శిటీ అనుమతి లభించకపోయిన యూనివర్శిటీ పేరుతో అమాయక విద్యార్థులను కళాశాల యాజమాన్యం మోసం చేస్తుందని అన్నారు. కళాశాల ఆవరణలో యూనివర్శిటీ పేరుతో మోసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బాధిత విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని ఎన్ఎస్‌యుఐ నాయకులు అన్నారు. కళాశాల వద్దకు బాధిత విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లితండ్రులు చేరుకుని ఆందోళన చేపట్టడంతో పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. కళాశాల లోపలికి వెళ్లేందుకు యత్నించిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బి. వెంకట్‌తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్, మండల అధ్యక్షుడు శివాజీ నాయక్‌తో పాటు పలువురు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి ఉప్పల్, మేడిపల్లి పోలీస్‌స్టేషన్లకు తరలించినట్లు తెలిపారు. కళాశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడతాం

- బిజెపి రాష్ట్ర యువ నాయకుడు ఏపీ మిథున్‌రెడ్డి
- షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి
- బీజేపీ నాయకులను అరెస్టులు చేసిన పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు



బీజేపీ యువ నాయకుడు మిథున్‌రెడ్డిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

**షాద్‌నగర్, ఆగస్టు 23, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన రజాకార్ల పాలనను తలపిస్తుందని, బీద ప్రజలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని, గత 9 సంవత్సరాలుగా బీద ప్రజలకు ఒక్క డబుల్‌బెడ్ రూం ఇల్లు ఇవ్వలేని ఈ రజాకార్ల బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని బీజేపీ రాష్ట్ర యువనాయకుడు ఏపీ మిథున్‌రెడ్డి అన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని డబుల్ బెడ్‌రూం ధరఖాస్తుదారులతో కలిసి ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ముట్టడి కార్యక్రమాన్ని పసిగట్టిన పోలీసులు ముందుగానే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని బారీకెడ్లను ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమాలకు తరలి వచ్చిన బీజేపీ నాయకులను, కార్యకర్తలను అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర యువ నాయకుడు ఏపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ... నిరుపేదలకు న్యాయం చేయలేని ఈ ప్రభుత్వాన్ని రాబోయేరోజుల్లో గద్దె దింపుతామని ఆయన హెచ్చరించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో గత 9 సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేని ఈ ఎమ్మెల్యేను బీజేపీ కార్యకర్తలు నిలదీస్తునే ఉంటారని, నిరసనలు ఆగవని ఆయన అన్నారు. అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల సమయంలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు వద్ద కూర్చివేసుకొని మరి కట్టిస్తానని హామీ ఇచ్చి నేటికి అక్కడ తట్ట మట్టికూడ తీయలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన ఒక్క హామీని కూడా బీదప్రజలకు సరిగ్గా అందలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పలువురు డబుల్‌బెడ్‌రూం ధరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరగబడదాం తరిమి కొడదాం !

-కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి
-పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తున్న కెసిఆర్
- 24, 26న కాంగ్రెస్ సభలను విజయవంతం చేయాలి
-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి



మాట్లాడుతున్న మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి

**పెద్దేముల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పథకాల పేరిట సిఎం కేసిఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కే.శోభారాణి ఆరోపించారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కే.గోపాల్ అధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, టీపిసిసి మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, సీనియర్ నాయకులు, న్యాయవాది ఎల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యులు నసీర్, మైపూస్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేసిఆర్ సర్కార్ గృహలక్ష్మి, కార్పోరేషన్ రుణాలు, కులవృత్తుల పేరిట బిసి రుణాలు ఒకరిద్దరికి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. నిజాం నిరంకుశ పాలనను కొనసాగిస్తున్న బిఆర్ఎస్‌ను తరిమి కొడదాం తిరగబడదాం అనే నినాదంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ ధనాన్ని మహరాష్ట్ర అభివృద్ధికి పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. కేసిఆర్ సర్కార్‌కు నూకలు చెల్లాయని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌లోకి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇండ్లు,రేషన్‌కార్డులు, పించన్లు, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ తదితర పథకాలతో ప్రజలకు చేరువయ్యిందని అన్నారు. ఈ నెల 24న కందనెల్లి జీపిఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న సమావేశానికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని, అట్టి సభతో పాటు ఈ నెల 26న చెవెళ్ళలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రజాగర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, డివైనర్సిములు, అంజి, ఆనంద్‌చారీ, గోపాల,మీనాజ్,తట్టెపల్లి నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సంఖ్యాకవర్గ సంక్షేమ శాఖ ద్వారా గ్రూప్-2 పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తుందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి ఒక ప్రకటనలో తెలియజేశారు.పేద మైనారిటీ విద్యార్థులు (ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు,జైనులు,సిక్కులు,పారిసిలు) గ్రూప్-2 సర్వీసెస్ ఉచిత శిక్షణ కొరకు ఈనెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.ఉచిత శిక్షణ 45 రోజులు ఇవ్వబడుతుందని మరిన్ని వివరాములకు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి కార్యాలయం జిల్లా ఐడిఓసి రూమ్ నెం ఎస్-17 వికారాబాద్ నందు సంప్రదించగలరు,ఇట్టి హార్డ్ కాపీలు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి కార్యాలయం వికారాబాద్ నందు ఇవ్వగలరు 9912740115 నంబరుకు కార్యాలయ వెళలో సంప్రదించగలరని తెలిపారు

## కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**కడ్తాల్,ఆగస్టు 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వీరశైవ, గౌడ, కురుమ, రజక, మహారాజుల, ముదిరాజ్,నాయి బ్రాహ్మణ, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో కుల సంఘాల నాయకులు బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు బిఆర్ఎస్ పార్టీ తరపున కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించినందుకు కులసంఘాల సభ్యులు కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, మాదారం గణేష్‌గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న పలు సంఘాల నాయకులు

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమం



ఘట్‌కేసర్‌లో ప్రచారం చేస్తున్న యూత్ కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త సింధూజరాణి తదితరులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 23, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని యువజన కాంగ్రెస్ జాతీయ సమన్వయ కర్త-తమిళనాడు యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సింధూజరాణి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. సింధూజరాణితో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి బద్దం రుక్వర్దన్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శుశాంత్‌గౌడ్‌లతో కలిసి పలు ఇండ్లు, దుకాణాలలో ప్రజలను కలుసుకొని కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోను చూపిస్తూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వృద్దులకు రూ.4 వేల పింఛను ఇస్తుందని, మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు ఏకదాటిగా రెండు లక్షల ఉద్యోగాల విడుదల, అమరవీరుల కుటుంబానికి రూ.25 వేలు, కౌలురైతుకు సంవత్సరానికి రూ.15 వేల రుపాయలు అందిస్తుందని వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, పట్టణ అధ్యక్షులు ఉల్లి అంజనేయులు, యూత్‌కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, కార్యదర్శి మామిండ్ల కార్తీక్‌యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్ కుమార్, నాయకులు గణేశ్‌నాయక్, బద్రి, సురేశ్, మల్లేశ్, సునీల్, ప్రశాంత్, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్




బార్వాద్ గ్రామంలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్,

**కోట్‌పల్లి, ఆగస్టు 23,ప్రభాతవార్త;** వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుపోందడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ.బీఆర్ఎస్ పార్టీ చేసింది ఏమి లేదని అంత కాంగ్రెస్ పార్టీ హయంలో అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు అంటూ దళితులను మోసం చేయడం తప్పా ఇచ్చింది ఏమి లేదని అది కుడా సంబంధిత బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని గ్రామాల్లో దళితులు లేరా అని అన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడం తప్పా ఇంకేమి లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏక కాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు.నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఇంటి గ్యాస్‌కు రూ.500, వందలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. దరణీ పోర్టల్ ద్వారా ఎంతో మంది రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ ఆన్సారీ, జిల్లా ప్రధాన కార్యదర్శి పి, నర్సింహరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, బార్వాద్ ఎంపీటీసీ నర్సింహరెడ్డి, మండల నాయకులు రాంచంద్రరెడ్డి, నర్సింహరెడ్డి, ఏసు, రాజిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి,అక్బర్, శ్రీకాంత్, అనంత్ రాములుగౌడ్, పాండు, రమేష్‌రాథోడ్, లవకుమార్, వెంకట్‌రాంరెడ్డి, బిచ్చయ్య, అశోక్, నర్సిములు, మైనోద్దిన్, తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

-బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మట్ట శ్రీనివాస్



ఎమ్మెల్యేకు స్వీటు తినిపిస్తున్న మట్ట శ్రీనివాస్

**పెద్దేముల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తాండూరు అభివృద్దిలో విప్లవాత్మక మార్పులు తెచ్చి నిరంతరం కృషి, పట్టుదలతో తిరుగులేని నాయకుడిగా పైలెట్ రోహిత్‌రెడ్డి ఎదిగారని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మట్ట శ్రీనివాస్ అన్నారు. సిఎం కేసిఆర్ బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్తిగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పేరు ఖరారు చేయడంతో బుదవారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ అధ్వర్యంలో నాగులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా మట్ట శ్రీనివాస్, బి,గోపాల్‌రెడ్డి, బి,శేఖర్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, పి.రాఘవేందర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ అభివృద్దిలో ముందుకు దూసుకెళుతున్న పైలెట్ రోహిత్‌రెడ్డికి సిఎం కేసిఆర్ టికెట్ కేటాయించి అభిమానులకు, పార్టీ కార్యకర్తలను ఆనందంలో ముంచారని అన్నారు. నియోజకవర్గంలో రోహిత్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొంది గులాబి సత్తా చాటుతారని ధీమా వ్యక్తంచేశారు. పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలోనే తాండూరు రూపురేఖలు పూర్తిగా మారాయని అన్నారు. రోహిత్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి కార్యకర్త తన శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ నాయకులు



కొడంగల్‌లో క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ నాయకులు

**కొడంగల్ రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్తః** రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం తప్పదని బీజేపీ నియోజకవర్గ నాయకులు అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం కొడంగల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి మాట్లాడారు. 2018 ఎన్నికల్లో మాయ మాటలు, ఉచిత హామీలతో గద్దెనెక్కిన బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక విస్మరించిందని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ, డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఉద్యోగాల కల్పన తదితర హామీలను అమలు చేయలేదన్నారు. హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి కూరవెంకటయ్య, జిల్లా కార్యదర్శులు బాబాయ్యనాయుడు, కే.చంద్రప్ప, తాలూకా కన్వీనర్ కుంద్రు నర్సిములు, కో కన్వీనర్ రాము, నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు బంద్యప్ప, సతీశ్, నర్సిములు, వెంకటేశ్, రాములు, ప్రధాన కార్యదర్శి కే.శ్రీను, పట్టణాధ్యక్షులు మోహన్‌రావు, బి.శ్రీకాంత్, యువ మోర్చా నాయకులు సాయికుమార్, మహేశ్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26,27న వికారాబాద్‌లో ఈశా గ్రామోత్సవం

-గ్రామీణ భారత క్రీడా స్ఫూర్తి సంస్కృతి ఉత్సవం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింపజేయడానికి ఉద్దేశించినదని జిల్లా యువజన మరియు క్రీడ అధికారి హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సామాజిక స్పృహ,సంప్రదాయాలు ఇంకా ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంచడమే లక్ష్యంగా ఈ క్రీడా కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించారన్నారు.ఈశా గ్రామోత్సవంలో ఇప్పటివరకు 8,412 జట్లు,1,00,167 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.మొట్టమొదటి సారి,ఈశా గ్రామోత్సవం తెలంగాణలో ఇంకా ఇతర దక్షిణ భారతదేశ రాష్ట్రాల్లో దాదాపు 80వేల మందికిపైగా క్రీడాకారులతో నిర్వహించబడుతుందని అన్నారు.ఆగస్టు26,27 తేదిలలో వికారాబాద్‌లో ఈశా గ్రామోత్సవం నిర్వహించడం జరగనుందని అందరూ ఆహ్వానితులేనన్నారు.స్థానిక బ్లాక్ గ్రౌండ్స్ /సాప్ కాలేజీ గ్రౌండ్‌లలో ఈనెల 26,27న ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు.పురుషులకు వాలీబాల్,మహిళలకు త్రో బాల్,గ్రామీణ ఆటలు ఇంకా సాంప్రదాయ కళలలో పోటీలను గ్రామోత్సవంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.కస్టర్,డివిజనల్ ,ఫైనల్-3 దశల్లో మ్యాచ్‌లు నిర్వహించబడతాయి.ఫైనల్ పోటీలు ఈ ఏడాది సెప్టెంబర్ 23న ఈశా యోగా సెంటర్,కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరుగుతాయి.విజేత జట్లకు నగదు బహుమతులు ,వాలీబాల్ (పురుషులు) రూ.5లక్షల త్రోబాల్ (మహిళలు) రూ.2లక్షలు మొత్తంగా 56 లక్షలకు పైగా నగదు బహుమతులు ఇంకా మెరిట్ సర్టిఫికెట్‌లు అందించబడతాయని ఆయన తెలియజేశారు.ఆసక్తి గలవారు రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్‌లో చేసుకోగలరని తెలిపారు.లేదా 8300030999కు కాల్ చేసిన రిజిస్టర్ చేసుకోగలరని వెల్లడించారు.